ప్రజాశక్తి
శుక్రవారం 13 అక్టోబర్ 2023 5
శ్రీ సత్యసాయి

ఇళ్ల నిర్మాణాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, జెడ్పీ చైర్మన్, కలెక్టర్

ఈకేవైసీకి దూరంగా 20 వేల మంది..!



◆ సాంకేతిక సమస్యలు, చేతివాటం
◆ నేటితో ముగియనున్న గడువు ◆ ఆందోళనలో రైతులు

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

ఈ-కెవైసికి ఇంకా 20 వేల మంది రైతులు దూరంగా ఉన్నాయి. ఈ-క్రాప్ బుకింగ్ కూడా ఇంకా జరగాల్సి ఉంది. ఈ-కెవైసి మాత్రం 93 శాతమే పూర్తయింది. శుక్రవారంతో నమోదు గడువు కూడా ముగియనుంది. మిగిలిపోయిన వారికి ప్రభుత్వ సహాయం ప్రశ్నార్థకమే అయ్యే సూచనలున్నట్టు సమాచారం. ఈ-క్రాప్, ఈ-కెవైసి రెండూ ఉంటేనే రైతులకు పంటలబీమా అయినా, నష్ట పరిహారమైనా, రైతు భరోసా అయినా వస్తుంది. అవి లేకపోతే రైతులకు ప్రభుత్వ సహాయం అందటం ప్రశ్నార్థకం. ప్రభుత్వం ఈ మేరకు మార్గదర్శకాలు సైతం ఇచ్చింది. ఈ మేరకు ఈ ప్రక్రియ గత కొంతకాలంగా నడుస్తూ వచ్చింది. ఒక్క రోజుల్లో ఏడు శాతం పూర్తి చేయడం సాధ్యమవుతుందా అన్నది చూడాల్సి ఉంది.

అనంతపురం జిల్లాలో 3.86 లక్షల హెక్టార్లలో పంటలు సాగయ్యాయి. ఈ-క్రాప్ బుకింగ్ 3.59 లక్షల ఎకరాలు మాత్రమే జరిగింది. ఇప్పటికి 93 శాతం పూర్తయింది. రైతులకు సంబంధించి ఈ-కెవైసి ఇంకా పూర్తి స్థాయిలో జరగలేదు. మొత్తం రైతులు 2,63,198 మంది రైతులుంటే.. 2,42,906 మంది రైతులు ఈ-కెవైసి చేసుకున్నారు. 20 వేల మంది రైతులు ఇంకా ఈ-కెవైసి చేసుకోవాల్సి ఉంది. రెండు కలిపి 93 శాతం

పూర్తయింది. శింగనమల, విడపకల్లు మండలాల్లో 89 శాతమే పూర్తయ్యింది. కళ్యాణదుర్గం మండలంలో 90 శాతం మాత్రమే పూర్తయ్యింది. బుక్కరాయసముద్రం, బ్రహ్మసముద్రం, గుత్తి మండలాల్లో 91 శాతమే పూర్తయ్యాయి. అనంతపురం మండలంలో 99.7 శాతం అత్యధికంగా నమోదయిన మండలంగా ఉంది.

అమల్లో సాంకేతిక సమస్య, చేతివాటాలు

అమల్లోకి సాంకేతిక సమస్యలున్నాయి. కొన్ని ఉత్పన్నమవుతుండగా, కొన్ని చోట్ల చేతివాటం నడుస్తున్నట్టు ఆరోపణలున్నాయి. బీమా, నష్ట పరిహారం, రైతుభరోసా అన్ని రకాల సహాయం అందటానికి ఇదే కీలకం కావడంతో ఇవి పూర్తి చేయాలంటే తమకు కొంత ముట్టజెప్పాలన్న డిమాండ్ కూడా వినిపిస్తోంది. రూ.500 నుంచి వెయ్యి రూపాయలకు వసూలు చేస్తున్నారన్న ఆరోపణలున్నాయి. ఇక కొన్ని చోట్ల మాత్రం సాంకేతిక సమస్యలూ ఉత్పన్నమవుతున్నాయి. ప్రధానంగా వరి పంట నమోదులో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. పంట మధ్యలోకెళ్లి ఈ-క్రాప్ బుకింగ్ చేయాల్సి ఉంటుంది. వెళ్లకుండా గట్టుపై నుంచి బుకింగ్ చేస్తే సక్రమంగా నమోదవనట్టు తెలుస్తోంది.

తదుపరి ప్రక్రియ :

నేటితో ఈ-క్రాప్, ఈ-కెవైసి నమోదు ప్రక్రియ పూర్తవుతుంది. ఈనెల 15 నుంచి 19వ తేదీన వరకు సోషియల్ ఆడిట్, గ్రామ సభలు నిర్వహిస్తారు. ఈనెల 23వ తేదీన సోషియల్ ఆడిట్ ఫిర్యాదులు పరిష్కరించబడును. ముసాయిదా జాబితాను ఈనెల 25వ తేదీన రైతు భరోసా కేంద్రాల వద్ద ప్రదర్శించనున్నారు.

పేదలందరికీ గృహాలు

ఎమ్మెల్యే శంకర నారాయణ, జెడ్పీ ఛైర్‌పర్సన్ గిరిజమ్మ

ప్రజాశక్తి-గోరంట్ల రూరల్

సొంతింటి కలను సాకారం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం పేదలందరికీ ఇళ్ల పట్టాలను మంజూరు చేసి గృహాలను నిర్మించి ఇస్తోందని పెనుకొండ ఎమ్మెల్యే శంకర నారాయణ, జెడ్పీ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ తెలిపారు. నవరత్నాలు పేదలందరికీ ఇళు సామూహిక గృహ ప్రవేశాల జిల్లా స్థాయి కార్యక్రమాన్ని గోరంట్ల మండలం మల్లాపల్లి గ్రామంలో గురువారం నిర్వహించారు. మల్లాపల్లి గ్రామంలో పూర్తిచేసిన జగన్నకాలనీని ఎమ్మెల్యే శంకర నారాయణ, ఎమ్మెల్సీ మంగమ్మ, జెడ్పీ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, కలెక్టర్ పి.అరుణ్ బాబు ఆధ్వర్యంలో గురువారం ప్రారంభించారు. ఎమ్మెల్యే శంకర నారాయణ మాట్లాడుతూ ప్రతి పేదవాడి సొంతింటి కలను ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సాకారం చేస్తున్నారని చెప్పారు. రాజకీయాలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా ప్రభుత్వ పథకాలను లబ్దిదారులకు అందజేస్తున్నట్లు చెప్పారు. ఎన్నికల ముందు తన పాదయాత్రలో ఇచ్చిన మాటకు కట్టుబడి నవరత్నాల పేరిట గహాలను మంజూరు చేసారన్నారు. ఇంకా అర్హత కలిగిన వారుంటే ఖాళీ స్థలాల్లో వారికి పట్టాలు మంజూరు చేస్తామన్నారు. జెడ్పీ ఛైర్‌పర్సన్ గిరిజమ్మ మాట్లాడుతూ పేదల సొంతింటి కలను ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సాకారం చేస్తున్నారని చెప్పారు. పేదల ఇళ్లు కాదు.. ఊళ్లనే నిర్మించి ఇస్తున్న ఘనత రాష్ట్ర ప్రభుత్వానికి దక్కుతోందన్నారు. కలెక్టర్ అరుణ్‌బాబు మాట్లాడుతూ ఇళ్ల పట్టాలు తీసుకున్న ప్రతి ఒక్కరూ నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని సూచించారు. పునాదులు, ఆపై స్థాయిలో ఉండే గహాలు ఉన్నాయని, వాటిని కూడా పూర్తి చేయాల్సి ఉందన్నారు. రానున్న కాలంలో ఈ కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకువెళ్తామని చెప్పారు. కాలనీలో బైపాస్ రోడ్డు వల్ల నష్టపోయిన లబ్ధిదారులకు త్వరలో మరొక చోటలో గహ నిర్మాణం చేపట్టి ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ రమణారెడ్డి, హౌసింగ్ డైరెక్టర్ శైలేంద్రనాథరెడ్డి, హిందూపురం మున్సిపల్ ఛైర్మన్ ఇంద్రజ, జెడ్పీటీసీ జయరామ్ నాయక్, ఎంపీపీ ప్రమీలమ్మ మూర్తి, సర్పంచి శివానంద, సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ శంకర్‌రెడ్డి, ఆర్డీవో భాగ్యరేఖ, మండల స్పెషల్ ఆఫీసర్ విజయ్ కుమార్, తహశీల్దార్ రంగనాయకులు, ఎంపీడీవో రఘునాథ్ గుప్తా, హౌసింగ్ పీడీ చంద్రమౌళి రెడ్డి పాల్గొన్నారు.

గడువులోగా పనులను పూర్తి చేస్తాం

భవన నిర్మాణ పనులకు ప్రాధాన్యత : కలెక్టర్

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, జెసి

ప్రభుత్వం కేటాయించిన ప్రభుత్వ ప్రాధాన్యత పనులను నిర్దిష్ట గడువులోగా పూర్తి చేస్తామని కలెక్టర్ అరుణ్ బాబు తెలిపారు. గురువారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్.జవహర్ రెడ్డి ప్రభుత్వ ప్రాధాన్యత పనులపై సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఇన్‌ఛార్జి జిల్లా జాయింట్ కలెక్టర్ కార్తీక్, డిఆర్‌ఒ కొండయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రెవెన్యూ, రీ సర్వే, భూ సేకరణ తదతర వాటిపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ రహదారులకు భూసేకరణ చేస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలు పూర్తి చేయడానికి తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిష్కరించడానికి అధికారులకు ఆదేశాలు ఇచ్చామన్నారు. ప్రభుత్వం కేటాయించిన నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.

సర్కారు సిమెంట్ చెరువు పాలు

ప్రజాశక్తి - చిలమత్తూరు

మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు వచ్చిన సిమెంట్ బస్తాలు ఎందుకు ఉపయోగపడని వాటిగా మారి చెరువులో దర్శనం ఇస్తున్నాయి. అభివృద్ధి కార్యక్రమాలకు ఉపయోగించాల్సిన సిమెంట్‌ను చెరువుపాలు చేశారు. చిలమత్తూరులో అభివృద్ధి కార్యక్రమాలకు వచ్చిన సిమెంట్ బస్తాలుగా వాటిపై ఉన్న గుర్తింపు ద్వారా తెలుస్తోంది. ప్రభుత్వం ఆర్డబ్ల్యుఎస్, పిఆర్, హౌసింగ్ శాఖల ద్వారా సిమెంట్ సరఫరా చేస్తుంది. అయితే పంచాయతీ శాఖకు సిమెంట్ వచ్చి 14 నెలలు అవుతుందని పిఆర్ ఎఇ జమల్ బాషా తెలిపారు. ఇక హౌసింగ్ ఎఇఇ సైతం ఈ ఈ సిమెంట్ తమది కాదని తేల్చారు. ఇక ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు అందుబాటులోకి రాలేదు. చాల రోజులుగా అభివృద్ధి పనులను కాంట్రాక్టర్లు సిమెంట్ కోసం అధికారులను కలుస్తున్నారు. సిమెంట్ తమ వద్ద లేదని అధికారులు చెప్పు కొస్తున్నారు. అయితే తాజాగా సిమెంట్ బస్తాలు ఎందుకు ఉపయోగపడని విధంగా చెరువులో దర్శనం ఇస్తున్నాయి. సంజీవరాయునిపల్లి గ్రామానికి వెళ్లే రోడ్డు పక్కన చెరువుకి పై భాగాన కంటికి కనిపించేవి 35 బస్తాలు దాకా వున్నాయి. వీటిని వివిధ అవసరాల రీత్యా ప్రజలు ద్విచక్రవాహనాలలో తీసుకెలుతుండగా నీటిలోని కొన్ని మునిగిపోయినట్లు తెలుస్తుంది. ఎన్ని

చెరువులో రోడ్డు పక్కనే పారవేసిన సిమెంట్ బస్తాలు

బస్తాలు ఇలా ఎలా వృధా అయ్యాయో అధికారులు తేల్చాల్సుంది. వచ్చిన బస్తాలు కాంట్రాక్టర్లకు ఇస్తామని ఉపయోగించు కోకుంటే కాంట్రాక్టర్‌కే నష్టం అని అధికారులు చెబుతున్నారు. అధికకాలం నిల్వ ఉంచి వధా చేసే బదులు ప్రాధాన్యత ఉన్న ప్రభుత్వ భవనాలకు ఇచ్చివుంటే కొన్ని నిర్మాణాలు వేగవంతంగా పూర్తీ అయ్యేవని మరి కొంత మంది కాంట్రాక్టర్లు వ్యాఖ్యానిస్తున్నారు, ఏది ఏమైనా ఈ సిమెంట్ ఎవ్వరికి ఇచ్చింది. ఎంత వృధా అయిందో తేల్చల్సిన బాధ్యత సంబందిత అధికారులపై ఉంది.

కోర్టుకు మావోయిస్టు నేత

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

మావోయిస్టు నేత సంజయ్ దీపక్ రావును గురువారం శ్రీ సత్యసాయి జిల్లా జడ్జి ముందు హాజరు పరిచినట్లు జిల్లా ఎస్పీ మాధవరెడ్డి తెలిపారు. పుట్టపర్తి సిపిఐ మావోయిస్టు పార్టీ పశ్చిమ కనుమల స్పెషల్ జోన్ సెంట్రల్ కమిటీ సభ్యులు సంజయ్ దీపక్‌రావును కోర్టు ఉత్తర్వుల మేరకు పుట్టపర్తి జె ఎఫ్ సి ఎం వారి వద్ద డీఎస్పీ ఆర్ వాసుదేవన్ ఆధ్వర్యంలో హాజరుపరచామన్నారు. సంజయ్ దీపక్ రావు వివిధ పేర్లతో మావోయిస్టు పార్టీలో పనిచేశారన్నారు. ఆయన తండ్రి దీపక్ శివరావు అంబర్నాథ్ టౌన్ థానే జిల్లా మహారాష్ట్ర కు చెందినవారన్నారు. దీపక్ రావు 1987లో జమ్మూ కాశ్మీర్‌లోని ఆర్‌ఈసి కాలేజీలో బి ఎలక్ట్రానిక్ ఇంజనీరింగ్ పూర్తి చేసినట్లు వివరించారు. ముంబై జ్యోతి శంకరం బెంగాల్ నుంచి ఆథాను సాహూలా ప్రభావంతో లెఫ్ట్ వింగ్ మావోయిస్టు భావాలకు ఆకర్షితులై కాలక్రమమైన మావోయిస్టు కార్యకర్తలతో చురుగ్గా పాల్గొనేవాడని వివరించారు. ప్రస్తుతం సిపిఐ మావోయిస్టు పార్టీ పశ్చిమ కనుమల సెంట్రల్ జోనల్ కమిటీ సభ్యులుగా సంజయ్‌దీపక్‌రావ్ కొనసాగుతున్నారన్నారు. పార్టీ కార్యాచరణలో భాగంగా దాడులు రచించడం యువతను రిక్రూట్ చేయడం వారికి శిక్షణ వంటి కార్యక్రమాలు సాగించేవాడన్నారు. ఇది ఇలా ఉండగా ఇదివరకే సంజయ్ దీపక్ రావు భార్య రాజి అలియాస్ సరస్వతిని శ్రీ సత్యసాయి జిల్లా కొత్తచెరువులో అరెస్టు చేసి, కోర్టు కు హాజరు పరిచినట్లు గుర్తు చేశారు.

జగన్‌రెడ్డీ.. రైతుల కష్టాలు చూడు

విద్యుత్ కోతలపై మాజీ మంత్రి పరిటాల సునీత ధ్వజం

ప్రజాశక్తి-కనగానపల్లి

రూ. లక్షలు పెట్టుబడి పెట్టి సాగు చేసిన పంటలు విద్యుత్ కోతలతో పూర్తిగా నష్టపోతున్నారు వారి కష్టాలు ఒకసారి చూడు అని మాజీ మంత్రి పరిటాల సునీత సిఎం జగన్‌పై నిప్పులు చెరిగారు. పంటలు ఎండుతుండడంతో రైతులు కన్నీరు పెట్టుకుంటుంటే ఈ గుడ్డి ప్రభుత్వానికి కనిపించడం లేదా అని నిలదీశారు. మండల పరిధిలోని గుదివాండ్లపల్లి, సోమరవాండ్లపల్లి, నరసంపల్లి గ్రామాల్లో గురువారం ఆమె క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులతో మాట్లాడారు. చీనీ, అరటి, టమోటా, వరి, వేరుశనగ తదితర పంటలు సాగు చేశామని, విద్యుత్ కోతల కారణంగా ఇప్పటికే వరి పైరు ఎండిపోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. టమోటా, చీనీ పంటలు కీలక దశలో ఉన్నాయని ఈ సయమంలో కనీసం 3 గంటలు కూడా విద్యుత్ అందడం లేదని వాపో యారు. బత్తాయి మొక్కల పూత, పిందె రాలిపోతున్నాయని కన్నీరు పెట్టుకున్నారు. లో ఓల్టేజీ కారణంగా మోటార్లు, స్టాటర్లు కాలిపోతున్నాయన్నారు. పరిటాల సునీత మాట్లాడుతూ ఇంత జరుగుతున్నా అధికారులు కానీ, ఎమ్మెల్యేలు కానీ రైతుల వైపు చూడలేదన్నారు. ఓట్లు వేయించుకున్న ఎమ్మెల్యేలు మొద్దు నిద్రపోతున్నారని విమర్శించారు. సిఎం జగన్‌కు ఎంత సేపూ చంద్రబాబుకి బెయిల్ రాకుండా చేయాలన్న దాని మీద ఉన్న ధ్యాస రైతులపై లేదన్నారు. ఇకనైనా 9 గంటల

ఎండిన వేరుశనగ పంటను పరిశీలిస్తున్న పరిటాల సునీత

విద్యుత్ ఇవ్వకపోతే టిడిపి ఆధ్వర్యంలో ఎస్‌ఈ కార్యాలయాన్ని ముట్టడి స్తామని హెచ్చరించారు. ఆమెతో పాటు రాష్ట్ర కార్యదర్శి నెట్టెం వెంకటేష్, మండల కన్వీనర్ యాతం పోతలయ్య, సర్పంచి సోమర చంద్రశేఖర్, తెలుగు యువత అధ్యక్షుడు బట్టా సురేష్ చౌదరి, నాయకులు ముకుందనాయుడు, శ్రీరాములు, ఆదెప్ప, చల్లా బాలకృష్ణ, మనోహర్‌నాయుడు, నాగభూషణ ఉన్నారు.

ఆర్టీసీ బస్సులో ప్రయాణించిన సునీత

'బాబుతో నేను' కార్యక్రమంలో భాగంగా పరిటాల సునీత ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేసి చంద్రబాబును అన్యాయంగా అరెస్ట్ చేసి జైలుకు పంపారని ప్రయాణికులకు వివరించారు. అంతకుముందు గుదివాండ్లపల్లి నుంచి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. మార్గమధ్యలో రైతులు, కూలీలను కలిసి చంద్రబాబు అరెస్టు అక్రమమని కరపత్రాలు పంపిణీ చేశారు.

వైసిపి ప్రభుత్వానికి అంతిమరోజులు

టిడిపి జిల్లా అధ్యక్షులు బికె.పార్థసారథి

ప్రజాశక్తి-రొద్దం

వైసిపి ప్రభుత్వానికి అంతిమరోజులు ప్రారంభమయ్యాయని టిడిపి జిల్లా అధ్యక్షులు బికె.పార్థసారథి పేర్కొన్నారు. మండల పరిధిలోని తాడంగిపల్లి గ్రామ పంచాయతీలో గురువారం బికె ఆధ్వర్యంలో చేపట్టిన 'బాబుతో నేను' కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి జగన్ అరాచక పాలనపై ప్రజలకు వివరించారు. ఆయన మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం అరాచకాలకు ఓటుతో స్వస్తి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. చంద్రబాబుని అక్రమంగా అరెస్టు చేయడం, నారా లోకేష్‌ను సిఐడి విచారణ పేరుతో వేధింపులకు గురి చేయడం వంటివి చేస్తూ సిఎం జగన్ మైండ్ గేమ్ ఆడుతున్నారని ధ్వజమెత్తారు. టిడిపి క్యాడర్ మనోధైర్యంతో ఉందని, చంద్రబాబు విడుదలయ్యేంత వరకూ పోరాటం ఆగదన్నారు. మినీ మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లి విస్తృతంగా తీసుకెళ్తామన్నారు. టిడిపికి ప్రజల్లో వస్తున్న స్పందన చూసి వైసిపి వెన్నులో వణుకు పుట్టి చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేశారని మండిపడ్డారు. కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు సుబ్బరత్నమ్మ, నియోజకవర్గ కమిటీ అధ్యక్షులు చిన్నప్పయ్య, సర్పంచి మహాలక్ష్మి, సర్పంచి నాగరాజు, హరీష్, మురళి, పుల్లప్ప చౌదరి, ఈడిగ శ్రీనివాసులు, బుడ్డన్న, రాజప్ప, తిప్పన్న, రంగన్న, మోహన్, మంజు, ప్రభాకర్, రమేష్ , కిష్ట, సాయికిరణ్, ఆది పాల్గొన్నారు.

'బాబుతో నేను' కార్యక్రమంలో భాగంగా ప్రజలను కలిసిన బికె పార్థసారథి

మడకశిర : వైసిపి ప్రభుత్వం కక్షపూరిత విధానాలను వివరించాలనే ఉద్దేశంతో గురువారం టిడిపి ఆధ్వర్యంలో పట్ట ణంలోని వారపు సంతలో ప్రజలు, వ్యాపారులకు కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా మైనార్టీ అధ్యక్షుడు భక్తర్, మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, పట్టణ అధ్యక్షుడు మనోహర్, ప్రధాన కార్యదర్శి పుల్లయ్య చౌదరి, రైతు సంఘం అధ్యక్షుడు రవీంద్రారెడ్డి, పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు తిమ్మరాజు, ఓబన్న, రవికు మార్, టిఎన్‌టియుసి నాయకులు బాబన్న, వైబి.నాగరాజు, నాయకులు గంగాధర్, తిమ్మయ్య, బేగార్లపల్లి గోపాల్, రమేష్, సోము, రవి, మంజు, తనూజ్, రామప్ప తదితరులు పాల్గొన్నారు.

జిపిఎస్ రద్దుకు యుటిఎఫ్

పోస్ట్‌కార్డ్ ఉద్యమం

ప్రజాశక్తి-మడకశిర

రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయుల సంక్షేమం కోరితే తక్షణమే జిపిఎస్‌ను రద్దు చేసి ఒపిఎస్‌ను అమలు చేయాలని చేయాలని జిల్లా యుటిఎఫ్ గౌరవాధ్యక్షులు కె.భూతన్న డిమాండ్ చేశారు. ఈ మేరకు గురు వారం పట్టణంలోని జడ్పి బాలికల ఉన్నత పాఠశాలలో యుటిఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వివిఎన్. మాలింగ ప్ప, జోగప్ప ఆధ్వర్యంలో పోస్ట్‌కార్డ్ ఉద్యమాన్ని ప్రారంభించారు. భూతన్న మాట్లాడుతూ గత ఎన్నికల సమయం లో ప్రతిపక్ష నాయకుడిగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి వచ్చిన వారంలోపే సిపి ఎస్‌ను రద్దు చేయకపోగా జిపిఎస్ చట్టాన్ని తేవడం ఉద్యోగ, ఉపాధ్యాయులను మోసగించడమే అన్నారు. కార్య క్రమంలో ఇ.నరసింహమూర్తి, హెచ్.సుదర్శన్, ఎం.లక్ష్మీనారాయణ, దత్తాత్రేయ, రమేష్, రమేష్‌స్వామి, దేవరాజు, బాబు, నంజప్ప, హనుమంతరాయ, రంగస్వామి, రామకృష్ణ, రామాంజనమ్మ, పి.నరసింహమూర్తి పాల్గొన్నారు.

పోస్ట్‌కార్డ్ ఉద్యమం నిర్వహిస్తున్న యుటిఎఫ్ నాయకులు

రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంజెబి విద్యార్థి

ప్రజాశక్తి-రొద్దం

రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు మండల పరిధిలోని మహాత్మాజ్యోతి బాపూలే(ఎంజెబి) పాఠశాల విద్యార్థి ఎన్.సంతోష్ ఎంపికైనట్లు ప్రిన్సిపల్ గోపాల్ గురువారం తెలిపారు. ఇటీవల జిల్లా స్థాయిలో జరిగిన సాఫ్ట్ బాల్ పోటీల్లో పాల్గొన్న సంతోష్ ప్రతిభ కనబరిచిన రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. మరికొందరు విద్యార్థులు ప్రతిభ చూపారని వారు ఎంపికయ్యే అవకాశం ఉందని తెలిపారు. సంతోష్‌ను ప్రిన్సిపల్‌తో పాఉ పిడి రామకృష్ణ, ఉపాధ్యాయులు నరేష్, రమణ, ప్రభాకర్, హనుమంతరాయుడు, మూర్తి, గీత, మంజుల, స్వాతి, శ్రీవిద్య, అభినందించారు.

విద్యార్థులతో ఎంజెబి పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయ బృందం

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి-సోమందేపల్లి

కె.కిష్టప్ప

శ్రీనివాసులు

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి వైఎస్ఆర్‌టిఎఫ్ కృషి చేస్తుందని జిల్లా అధ్యక్షుడు కాడిశెట్టి శ్రీనివాసులు తెలిపారు. వైఎస్ఆర్‌టిఎఫ్ సోమందేపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక మండల పరిషత్ ప్రాథ మిక పాఠశాలలో నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం జిల్లా అధ్యక్షుడి ఆధ్వర్యంలో మండల కమిటీని ఎన్నిక చేశారు. గౌరవాధ్యక్షుడిగా డికె.లక్ష్మానాయక్, అధ్యక్షులుగా కె.కిష్టప్ప, ప్రధాన కార్యదర్శిగా ఎన్.శ్రీనివాసులు, కోశాధికారిగా పి.చంద్రశేఖర్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కె.కాల య్య, ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, జిల్లా కౌన్సిలర్లు, సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో డివిజన్ నాయకులు సాయినాథరెడ్డి, సురేందర్‌రెడ్డి, నాగశేఖర్, తదితరులు పాల్గొన్నారు

జాతీయ సైన్స్‌స్పేర్ అవార్డుకు పులమితి విద్యార్థి

లేపాక్షి : మండల పరిధిలోని పులమితి జడ్పి హైస్కూల్ విద్యార్థి రహీమ్‌కి జాతీయ సైన్స్ స్పేర్ అవార్డుకు ఎంపికయ్యాడు. దీంతో గురువారం ఎంఇఒ నాగరాజునాయక్ ఆధ్వర్యంలో సైన్స్ ఉపాధ్యాయుడు గిరిధర్ ప్రసాద్‌ని స్థానిక ఎంఇఒ కార్యాలయంలో సన్మానించారు. అలా గే విద్యార్థి రహీమ్‌ని ఉపాధ్యాయులు అభినందిం చారు. భవిష్యత్తులో మరిన్ని ప్రయోగాలు చేసి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కియా ఎస్ఐగా రమేష్ బాబు

పెనుకొండ : మండల పరిధిలోని కియా పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐగా రమేష్‌బాబు గురువారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేస్తున్న ఎస్ఐ వెంకటరమణ సిఐగా ఉద్యోగోన్నతిపై బదిలీ అయ్యారు. పెనుకొండ ఎస్ఐగా పనిచేస్తున్న రమేష్‌బాబును కియా ఎస్ఐగా నియమించారు.

తాగునీటి సమస్యపై

ఖాళీ బిందెలతో నిరసన

ప్రజాశక్తి-మడకశిర రూరల్

తాగునీటి సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గురువారం మండల పరిధిలోని పత్తికుంట గ్రామ స్తులు స్థానిక ఎంపిడిఒ కార్యాలయం వద్ద ఖాళీ బిందెలతో నిరసన చేపట్టారు. వారికి కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షు లు రామాంజనేయులు మద్దతు పలికారు. అనంతరం ఎంపిడిఒ సోనియాబాయికి వినతి పత్రం అందజేశారు. గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామంలో ఆరు నెలలుగా తాగునీటి సమస్య నెలకొన్నా పట్టించుకునే వారే కరువ య్యారని వాపోయారు. పలుమార్లు అధికారుల చుట్టూ తిరిగినా, వినతిపత్రాలు ఇచ్చినా ఫలితం లేదన్నారు. విధి లేని పరిస్థితుల్లో బోరుబావులను ఆశ్రయిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. స్పందించిన ఎంపిడిఒ, ఆర్‌డబ్ల్యూ ఎస్ ఇంజినీర్ వారితో మాట్లాడుతూ త్వరలోనే తాగునీటి బోరు మరమ్మతులు చేయించి సమస్యను పరిష్కరిస్తామ న్నారు. అంతవరకూ ట్యాంకర్ ద్వారా సరఫరా చేస్తామని తెలపడంతో వారు ఆందోళన విరమించారు.

ఎంపిడిఒ కార్యాలయం ముందు బైఠాయించిన పత్తికుంట గ్రామస్తులు

రాష్ట్రస్థాయి యోగా పోటీలకు నల్లచెరువు విద్యార్థులు

నల్లచెరువు : మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో చదువుతున్న విద్యార్థినులు రాష్ట్రస్థాయి యోగా పోటీలకు ఎంపికయ్యారు. తరగతికి చెందిన పావని, గీతిక, ఏడవ తరగతికి చెందిన సుమేర అనే విద్యార్థినిలు యోగా శిక్షణలో అండర్ -14 విభాగంలో. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ద్వారా నిర్వహించిన పోటీలలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి విభాగానికి ఎంపిక అయ్యారు. ఈ సందర్భంగా గురువారం కేజీబీవీ ప్రిన్సిపల్ శిరీష, మాట్లాడుతూ విద్యార్థినిలకు సరియైన శిక్షణ అందిస్తే రాష్ట్రస్థాయిలోనే కాక జాతీయస్థాయిలో కూడా ప్రతిభ కనబరుస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

19న కనకదాసు విగ్రహావిష్కరణ

కొత్తచెరువు : గోరంట్ల లో ఈనెల 19న కురుబ సంఘం ఆధ్వర్యంలో కనకదాసు విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కురుబసంఘం జిల్లా నాయకులు సామకోటి ఆదినారాయణ తెలిపారు. ఈ విగ్రహావిష్కరణకు సంబందించిన పోస్టర్లను కొత్తచెరువులో గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కురుబ సంఘం నాయకులు గోరంట్ల నారాయణస్వామి, మల్లికార్జున, వెంకట శి,వ క్రిష్టప్ప, రాము, అంగడి ప్రభాకర్, కమ్మన్న, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆలయానికి కుర్చీలు వితరణ

పుట్టపర్తి రూరల్: మండల పరిధిలోని ఎనుములపల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న కాశి విశ్వేశ్వర ఆలయానికి వైసిపి పట్టణ కన్వీనర్ రంగారెడ్డి కుర్చీలను అందజేశారు. ఈ మేరకు ఆయన గురువారం ఆలయానికి దాదాపు 30 కుర్చీలను అందజేశారు. ఏనుములపల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఆలయానికి దాతలు సహకారం అందిస్తుండగా రంగారెడ్డి తనవంతుగా కుర్చీలు అందజేశారు.

మృతుని కుటుంబానికి ఆర్థికసాయం

బత్తలపల్లి : మండలంలోని యర్రాయపల్లి గ్రామానికి చెందిన వైసిపి కార్యకర్త సాకే ఈశ్వరయ్య ఇటీవల గుండెపోటుతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి భార్య కేతిరెడ్డి సుప్రియ మృతుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందించారు. మృతునిభార్య రామాంజినమ్మకు ఎమ్మెల్యే స్వగహంలో రూ.20వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి రైతు విభాగం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కమతం ఈశ్వరయ్య, జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేత్రదానం

ధర్మవరం టౌన్ : పట్టణంలోని కోట దాసరి వీధికి చెందిన వద్ది రంగనాయకులు అనే విశ్రాంత రెవెన్యూ ఉద్యోగి అనారోగ్యంతో మృతి చెందారు. నేత్రదానంపై విశ్వదీప సేవా సంఘం ఆధ్వర్యంలో మృతునికుటుంబ సభ్యులకు అవగాహన కల్పించారు. మృతునికుటుంబ సభ్యుల అంగీకారం మేరకు జిల్లా అంధత్వ నివారణ సంస్థ హైదరాబాద్, ఎల్వి ప్రసాద్ కంటి ఆసుపత్రి టెక్నీషియన్ నాగరాజు నేత్రాలను సేకరించారు. నేత్ర దానానికి సహకరించిన మృతిని భార్య రెడ్డమ్మ, కుమారులు ఆనంద్, ప్రసాద్, కుమార్తె దుర్గా, అల్లుడు సురేష్, చిప్పల రెడ్డప్ప, రంగాకు విశ్వ దీప సేవా సంఘం వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వదీప సేవా సంఘం వ్యవస్థాపకులు కోళ్ల మొరం చంద్రశేఖర్ రెడ్డి, అధ్యక్షులు గాజుల సురేష్, మాధవ, రఘు, సభ్యులు పాల్గొన్నారు.

15 వరకు రైతు భరోసా నమోదుకు అవకాశం

పుట్టపర్తి అర్బన్ : కొత్తగా అర్హత సాధించిన రైతులకు వైయస్సార్ రైతు భరోసా, పిఎం కిసాన్ పథకంలో నమోదు చేసుకోవడానికి ఈనెల 15 వరకు అవకాశం కల్పిస్తున్నట్లు వ్యవసాయ శాఖ ప్రత్యేక కమిషనర్ చేవూరు హరికిషన్ తెలిపారు. ఈ మేరకు ఆయన గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. గత నాలుగు సంవత్సరాలుగా అర్హత కలిగిన రైతులందరికీ సాయం అందుతోందన్నారు.

ఎన్నికలకు సిద్ధం కావాలి : టిడిపి

ధర్మవరం టౌన్ : సార్వత్రిక ఎన్నికలకు ప్రతి ఒక్కరూ సిద్ధం కావాలని టిడిపి శ్రేణులు కాటమయ్య, పరిసే సుధాకర్, భీమనేని ప్రసాద్ నాయుడు, నాగూర్ హుస్సేన్ తెలిపారు. పట్టణంలోని ముఖ్య నాయకులకు, వార్డులలో గల ముఖ్య నాయకులకు, ఎర్రగుంట సర్కిల్ వద్దగల పరిటాల కార్యాలయంలో సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ వచ్చే ఆరు నెలల కాలం ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్త ప్రజాక్షేత్రంలోనే ఉండాలని సూచించారు. నియోజకవర్గంలో తప్పనిసరిగా తెలుగుదేశం పార్టీ జెండా ఎగురవేయడానికి సైనికుల్లా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చింతపులుసు పెద్దన్న, శ్రీరామ్మూర్తి, అంబటి సనత్, మారుతిస్వామి, రాళ్లపల్లి షరీఫ్, చీమల రామాంజనేయులు, పట్టణంలోని వార్డుల ఇన్‌ఛార్జులు, తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE ADDL. JUNIOR CIVIL JUDGE, HINDUPUR
O.S. No.378 /2021
Between
Smt.Krishnamma ...Plaintiff
And
P.Chowdi Reddy and others ...Defendants
To,
A.Vasu Sai Krishna S/o Dr.A.B.Rayudu, aged 50 years, Door No. 1-12-39, Sai Nivasa, Behind New Church, Old Gajuvaka, Vishakapatnam-26, Rep. By its Sun in Fra, Plot No.6, Journalist Colony, Road No.3, Banjarahils, Hyderabad-34, Telangana State.
SUMMONS TO DEFENDANT No.5
Please take Summons that the Plaintiff filed a suit against You and others for partition and separate possession of thte suit property. you No.5 may attend the court on 15-11-2023 at 10.30 A.M. either in penen or through an Advocate. If, you No.5 failed to do so, the matter will be decided an ex-parte.
(By the order of the court)
K.NAGAPPA
ADVOCATE FOR PLAINTIFF HINDUPUR

రెఫర్ విషయంలో వైద్యురాలిపై విచారణ

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురం జిల్లా ప్రభుత్వ అసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న గైనకాలజిస్టు నాగసింధు కాన్పు కోసం వచ్చిన వారిని తాను నిర్వహిస్తున్న సొంత అసుపత్రికి రెఫర్ పేరుతో తీసుకెళుతుందన్న విషయంపై అధికారులు విచారణ చేపట్టారు. వైద్య విధాన పరిషత్ డిసిహెచ్ఎస్‌కు ఆదేశాల మేరకు ధర్మవరం ఏరియా అసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న గైనకాలజిస్టు పద్మలతను విచారణ అధికారిగా నియమించారు. ఈ మేరకు విచారణ అధికారిణి పద్మలత హిందూపురం జిల్లా అసుపత్రిలో వైద్యురాలు నాగసింధు, వైద్య ఆరోగ్య సిబ్బందితో గురువారం విచారణ చేసి, రాత పూర్వకంగా సంజాయిషీ లేఖను తీసుకున్నారు. ఈ విచారణలో వీరితో పాటు ఆర్ఎంఒ రుక్మిణమ్మ పాల్గొన్నారు.

వైద్యులపై చర్యలు తీసుకోండి :

హిందూపురం జిల్లా ప్రభుత్వ అసుపత్రిలో కాన్పు కోసం వచ్చిన గర్భిణులను రెఫర్ చేస్తున్న వైద్యులపై చర్యలు తీసుకోవాలని కమ్యూనిస్టు పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు గురువారం విచారణ కోసం వచ్చిన విచారణ అధికారికి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు నరసింహప్ప, నాగరాజు, సిపిఐ నాయకులు ఇస్మాయిల్, జబివుల్లా, వెంకటేష్, ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైద్యురాలిని విచారిస్తున్న విచారణ అధికారిణి పద్మలత

చేనేత వ్యవస్థను నాశనం చేసే కుట్ర : జనసేన

విలేకరులతో మాట్లాడుతున్న చిలకం

ప్రజాశక్తి ధర్మవరం టౌన్

ధర్మవరంలో చేనేత వ్యవస్థను నాశనం చేసే కుట్రలో భాగంగానే పట్టణంలో మాంగళ్య సిల్క్ షోరూంను ప్రారంభించారని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి చిలకం మధుసూదన్‌రెడ్డి విమర్శించారు. ఈ మేరకు ఆయన గురువారం తన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ధర్మవరంలో వేలాది మంది చేనేత పట్టుచీరల వ్యాపారాలు చేసుకుంటూ జీవిస్తున్నా రన్నారు. కరోనా సమయం నుంచి చేనేత వ్యవస్థ దెబ్బతిని ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న తరుణంలో మాంగళ్య సిల్క్ షోరూంను ప్రారంభించారన్నారు. ఇందుకు ఎమ్మెల్యే బాధ్యత వహించాలన్నారు. చేనేతల ఓట్లతో గెలిచిన ఆయన చేనేతలకు అండగా ఉండి మాంగళ్య సిల్క్ రాకుండా చేసి ఉండాల్సిందన్నారు. అధికార పార్టీ నాయకులు కార్పొరేట్ సంస్థలతో కుమ్మక్కై, చేనేతలను, వ్యాపారులకు అన్యాయం చేయడం బాధాకర మన్నారు. మాంగళ్య సిల్క్ యజమానులు ఒక్కసారి ఆలోచించి పట్టుచీరలు కాకుండా అందులో ఇతర వస్త్రాలను వ్యాపారం చేసుకోవాలని ఆయన సూచించారు. పట్టుచీరల వ్యాపారం చేస్తే చేనేతల కోసం తాము అడ్డుకుంటామన్నారు. ముఖ్యమంత్రి కాకినాడ జిల్లాలో సామర్లకోటలో జరిగిన ఓ కార్యక్రమంలో తమ అధినేత పవన్‌కల్యాణ్ పై వ్యక్తిగత దూషణలు చేయడం పద్ధతికాదన్నారు. తమ అధినేత పవన్ కళ్యాణ్ పై విమర్శలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.

కూలిన కల్వర్టు పరిశీలన

లేపాక్షి : మండల పరిధిలోని బయన్నపల్లికి వెళ్లే రహదారిపై నిర్మించిన కల్వర్టు కూలిపోగా ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ చొరవతో తాత్కాలిక మరమ్మతులు చేయడానికి ప్రయత్నం చేశారు. ఆ సమయంలో అధికారులు నిబంధనల పేరుతో అనుమతి ఇవ్వలేదు. నాలుగు నెలలు కావస్తున్నా అధికారులు కల్వర్టు నిర్మాణానికి చర్యలు తీసుకోకపోవడంతో గురువారం టిడిపి నాయకులు కల్వర్టు కూలిన ప్రదేశాన్ని సందర్శించారు. వారు మాట్లాడు తూ అధికారులు ఐదు రోజుల్లోపు కల్వర్టు పనులు ప్రారంభిచకపోతే ఎమ్మెల్యే సొంత నిధులతో తాము కల్వర్టు నిర్మిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగరాజు, నాగలింగారెడ్డి, మండల కన్వీనర్ జయప్ప, ఆనందకుమార్, ఆదినారాయణ రెడ్డి, శ్రీరామిరెడ్డి, చంద్రశేఖర్‌గౌడ్, చిదంబర్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, బయన్నపల్లి నాగరాజు, రవి, లక్ష్మన్న, తిప్పారెడ్డి, మల్లిస్వామి, శనివారమప్ప, తదితరులు పాల్గొన్నారు.

'సజ్జల'ను కలిసిన 'బత్తల'

ప్రజాశక్తి, కదిరి టౌన్

బిసి సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ బత్తల వెంకటరమణ విజయవాడలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డిని గురువారం కలిశారు. ఈ సందర్భంగా వై ఎపి నీడ్స్ జగన్ అనే కార్యక్రమం, త్వరలో జరిగే బస్సు యాత్ర,బీసీ సమస్యలపైన జాగృతిక యాత్రలపై చర్చించినట్లు సమాచారం. అదే విధంగా కదిరి నియోజకవర్గ రాజకీయ పరిస్థితులపై చర్చించినట్లు తెలిసింది. ఈ సమావేశంలో వైసిపి కదిరి పట్టణ మాజీ అధ్యక్షులు కె.ఎస్ బహుద్దీన్, మైనార్టీ నాయకులు బాబా ఫకృద్దీన్, అలంకార్ జాకీర్ తదితరులు ఉన్నారు.

సజ్జల రామకృష్ణారెడ్డితో కదిరి నాయకులు

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

ప్రజాశక్తి-హిందూపురం

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తోందని ప్రముఖ చిన్న పిల్లల వైద్యులు కేశవులు, రామచంద్ర రావు, ఆఫ్తాబ్ అన్నారు. గురువారం రూరల్ మండలం కిరికెర వద్ద ఉన్నా ఎల్ఆర్‌జి పాఠశాల కార్యదర్శి బాలసుందరం అధ్యక్షతన అఖిల భారత చిన్న పిల్లల వైద్యుల సమాఖ్య సౌజన్యంతో విద్యార్థులకు అరోగ్యంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతు మారుతున్న సమాజంలో ఆచార వ్యవహారాలు, ఆహారపు అలవాట్లలో చాలా మార్పులు వస్తున్నాయన్నారు. జంక్ ఫుడ్‌ను ఎక్కువగా చిన్నారులు వాడుతున్నారు వాటికి అలవాటు పడి అనారోగ్యానికి గురి అవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ప్రసాద్, ఎఒ సంజీవ రెడ్డి, ఎహెచ్ఎం సుధ, హరినాథ్, వెంకట ప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చిన్నారులతో వైద్యులు, పాఠశాల కార్యదర్శి, హెచ్ఎం, ఉపాధ్యాయులు

అరాచక ప్రభుత్వానికి బుద్ధి చెబుదాం : టిడిపి

కరపత్రాలను పంపిణీ చేస్తున్న నాయకులు

ప్రజాశక్తి పుట్టపర్తి అర్బన్

రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందని ప్రజలే తగిన బుద్ధి చెప్పాలని మాజీ ఎమ్మెల్సీ బచ్చలి పుల్లయ్యచ టిడిపి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ పిలుపునిచ్చారు. చంద్రబాబు అరెస్టుకు నిరసనగా టిడిపి హయాంలో జరిగిన అభివద్ధిని వివరిస్తూ కరపత్రాల ద్వారా బాబుతో నేను అనే కార్యక్రమాన్ని పట్టణంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో దౌర్జన్యాలు అక్రమ కేసులు బనాయిస్తూ పోలీసులను అడ్డుపెట్టుకొని పాలన చేస్తున్న జగన్‌కు ప్రజలే బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐ టిడిపి నియోజకవర్గ అధ్యక్షులు జయప్రకాష్, నాయకులు భీమనేని కిష్టప్ప, బేకరీ నాయుడు, అమ్మినేని కేశవ, ముకుంద, బుద్ధప్ప, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బుక్కపట్నం : చంద్రబాబు నాయుడు కు మద్దతుగా నిలిచి వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపుదామని మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య అన్నారు. గురువారం సాయంత్రం మండల కేంద్రంలో బాబుతో నేను కార్యక్రమంలో భాగంగా ఇంటింటా టిడిపి కరపత్రాల పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, మండల కన్వీనర్ మల్లిరెడ్డి, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షురాలు యశోద రాయుడు , టౌన్ కన్వీనర్ జంగం వెంకటరాముడు, మాజీ ఎంపీపీ బాలు, సుబ్బారెడ్డి, తెలుగు మహిళా అధ్యక్షురాలు లావణ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పరిగి : చంద్రబాబుతో నేను కార్యక్రమంలో భాగంగా పరిగి మండల కేంద్రంలో టిడిపి నాయకురాలు సవితమ్మ గురువారం పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వెంకటేష్, గోవింద్ రెడ్డి, కంకర శ్రీనివాసులు, ఐ టిడిపి మంజునాథ్, నాగభూషణం, పాలెం చంద్ర తదితరులు పాల్గొన్నారు.

ముదిగుబ్బ : మండలం లోని కమ్మ వారి పల్లి, సిద్దన్న గారి పల్లి, ఉప్పలపాడు తదితర గ్రామాల్లో గోనుగుంట్ల సూర్యనారాయణ అభిమానులు సంతకాల సేకరణ చేపట్టారు. చంద్రబాబు అరెస్టుకు వ్యతిరేకంగా సేకరిస్తున్న ఈ సంతకాల సేకరణతో రాష్ట్రపతికి ఫిర్యాదు చేయనున్నట్లు వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు నారాయణస్వామి, లక్ష్మీనారాయణ, జయకృష్ణ, లోకేష్, బాలభాస్కర్, సురేష్ రెడ్డి, రామాంజి తదితరులు పాల్గొన్నారు

జగనన్న పాలనలో ప్రజల చెంతకే వైద్యం

ప్రజాశక్తి-గోరంట్ల రూరల్

సిఎం జగన్ పాలనలో 'జగనన్న ఆరోగ్య సురక్ష' ద్వారా ప్రజల చెంతకే వైద్యం అందిస్తున్నామని ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ, జడ్పీ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, ఎమ్మెల్సీ మంగమ్మ పేర్కొన్నారు. మండల పరిధిలోని బూదిలి ప్రాథమిక పాఠశాలలో గురువారం 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా సిఎం జగన్ పాలన సాగిస్తూ ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరూ 'జగనన్న ఆరోగ్య సురక్ష'ను సద్వినియోగం చేసుకుని ఆరోగ్యవంతులుగా ఉండాలని పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు 'జగనన్న ఆరోగ్య సురక్ష' వైద్య శిబిరాన్ని సందర్శించి వైద్య సేవలపై ఆరా తీశారు. శిబిరంలో ప్రతి ఒక్కరికీ మందులు, జగనన్న ఆరోగ్య సురక్ష కిట్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో పుట్టపర్తి ఆర్‌డిఒ భాగ్యరేఖ, గోరంట్ల మార్కెట్ యార్డ్ ఛైర్మన్ బూదిలి వేణుగోపాల్‌రెడ్డి, సర్పంచి ఆంజనేయులు, ఎంపిపి ప్రమీలమూర్తి, జడ్పిటిసి పాలే జయరామ్ నాయక్, మండల ప్రత్యేకాధికారి విజయకుమార్ రెడ్డి పాల్గొన్నారు.

రొద్దం : 'జగనన్న ఆరోగ్య సురక్ష' ప్రజారోగ్యానికి భరోసా అని ఎంపిపి చంద్రశేఖర్ పేర్కొన్నారు. మండల పరిధిలోని ఆర్.లోచర్ల సచివాలయం పరిధిలో గురువారం 'జగనన్న ఆరోగ్య సురక్ష' వైద్య శిబిరం నిర్వశించారు. ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఆధ్వర్యంలో పోషక పదార్థాల ప్రదర్శన ఏర్పాటు చేశారు. కార్యక్రమాల్లో ఎంపిడిఒ రాబర్ట్ విల్సన్, తహశీల్దార్ అనంతాచారి, ఇఒఆర్‌డి కేశవరెడ్డి, ఎంపిపి చంద్రశేఖర్, స్వచ్ఛాంధ్ర స్టేట్ డైరెక్టర్ బి.నారాయ ణరెడ్డి, పెనుకొండ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కలిపి శ్రీనివాసులు, జిల్లా సాంస్కృతిక కన్వీనర్ జెట్టి మారుతిరెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ ఆర్ఎ.రవిశేఖర్‌రెడ్డి, సర్పంచులు గంగాధర్, సోమిరెడ్డి పాల్గొన్నారు.

మడకశిర : మండల పరిధిలోని ఆర్.అనంతపురంలో 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పోషకాహార స్టాల్స్‌ను పరిశీలించారు. కార్యక్రమంలో ఇఒఆర్‌డి శైలజ, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి రేకులకుంట హనుమంతరాయప్ప, సర్పంచి శివలింగప్ప, జడ్పిటిసి మూర్తి, డాక్టర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

లేపాక్షి : స్థానిక కస్తూరిబా పాఠశాలలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో వివిధ రకాల పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అంగన్వాడీ సిబ్బంది పోషకాహార విలువలు గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో తహశీల్దార్ బాబు, వైద్యులు చిరంజీవి, ఇఒఆర్‌డి శివన్న, కార్యదర్శులు ప్రకాష్, నాగేంద్ర, మారుతి, అంగన్వాడీ సూపర్‌వైజర్లు, అంగన్వాడీ కార్యకర్త ధనమ్మ, తదితరులు పాల్గొన్నారు.

చిలమత్తూరు సమావేశంలో మాట్లాడుతున్న దీపిక

నంబులపూలకుంట : మండల పరిధిలోని పెడబల్లి గ్రామంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎంపిపి రాము, ఎంపిడిఒ ఆదినారాయణతో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ టి సరస్వతి, వైద్యాధికారులు డాక్టర్ ఆసియా, డాక్టర్ ఆనంద్‌వర్ధన్, వాటర్ షెడ్ చైర్మన్ బయారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చిలమత్తూరు : జగనన్న ఆరోగ్య సురక్ష' పేద ప్రజలకు వరం లాంటిదని వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త దీపిక అన్నారు. ఈ మేరకు ఆమె గురువారం మండలంలోని మొరసలపల్లిలో గల ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించిన 'జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ పురుషోత్తమరెడ్డి, తహశీల్దార్ నాగరాజు, ఎంపిడిఒ నరేష్‌కృష్ణ, ఎంపీటీసీలు జగన్మోహన్ రెడ్డి, సర్పంచులు వెంకటమ్మ, తిరుమలేష్, మురళీమోహన్, తదితరులు పాల్గొన్నారు.

కదిరి అర్బన్ : మండలంలోని ముత్యాల చెరువు సచివాలయ పరిధిలో జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఎంపిపి అమర్ నాథ్ రెడ్డి, ముత్యాల చెరువు సర్పంచి శుభలేఖ విశ్వనాథ్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రత్యేక వైద్య అధికారులు వినోద్ కుమార్, కిరణ్ కుమార్ వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ అంజినప్ప, మండల పరిపాలన అధికారి వెంకట నారాయణ రావు, హెల్త్ సూపర్వైజర్ విజయ్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

హిందూపురం : గ్రామీణ ప్రాంతాలలోనే ప్రజలందరినీ సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దడమే ధ్యేయంగా జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందని వైసిపి ఇన్‌చార్జ్ దీపిక వేణు రెడ్డి అన్నారు. గురువారం హిందూపురం రూరల్ మండలం మలగూరులో గ్రామ సర్పంచ్ రమేష్ అధ్యక్షతన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ నరేంద్ర, జెడ్పీటీసీ నాగభూషణప్ప, రాష్ట్ర సహాయ కార్యదర్శి కొటిపి హనుమంత రెడ్డి, ఎంపీటీసీ తులసి, మండల కన్వీనర్ సంతెబిదునూరు రాము తదితరులు పాల్గొన్నారు.

ముదిగుబ్బ : మండలంలోని సానేవారిపల్లిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అధికారులు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న వైద్య సేవల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు రాజేంద్ర, నాగేంద్ర నాయక్, వైసిపి మండల కన్వీనర్ సివి. నారాయణరెడ్డి, జెడ్పీటీసీ తిరుమల సేవేనాయక్ తదితరులు పాల్గొన్నారు.

నల్లచెరువు : మండల పరిధిలోని పంతులచెరువు సచివాలయ పరిధిలో గల తవలంమర్రి పాఠశాలలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా నిర్వహించిన మెగా హెల్త్ క్యాంప్‌లో జనరల్ ఫిజీషియన్ డాక్టర్ ముస్తఫా, కంటి వైద్య నిపుణులు డాక్టర్ అనురాధ, జనరల్ ఫిజీషియన్ డాక్టర్లు డాక్టర్ ఐనోద్దిన్, డాక్టర్ నాగార్జున రెడ్డి పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచులులు అంజనమ్మ, రమణారెడ్డి, కృష్ణారెడ్డి, సొసైటీ ప్రెసిడెంట్ జయచంద్రారెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

బత్తలపల్లి : మండలంలోని మాల్యవంతం గ్రామ సచివాలయం వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ బగ్గిరి త్రివేణిరెడ్డి, పార్టీ మండల కన్వీనర్ జయరాంరెడ్డి తదితరులు మాట్లాడుతూ వైద్య సిబ్బంది, వాలంటీర్లు ఇంటింటికి వెళ్లి పలు రకాల రక్త పరీక్షల నిర్వహించి ప్రజల ఆరోగ్య వివరాలు తెలుసుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సాయి మనోహర్,ఈవోఆర్డీ దివాకర్, సీఎస్డీటీ శారద, వైఎస్ఆర్సిపి మాజీ మండల కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి, ప్రభుత్వ వైద్యాధికారులు డాక్టర్ గంగిరెడ్డి, డాక్టర్ రామకృష్ణ, మహిళాస్పెషలిస్ట్ వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

భవనం పైనుంచి పడి తాపీమేస్త్రీ మృతి

పుట్టపర్తి క్రైమ్ : పట్టణంలోని చిత్రావతి బైపాస్ రోడ్డులో గల దుర్గమ్మ గుడి సమీపంలో ఉన్న సాయి రివర్ వ్యూ అపార్ట్మెంట్ వెనక భాగంలో నూతనంగా నిర్మిస్తున్న భవనం మొదటి అంతస్తు పై పడి తాపీ మేస్త్రీ మృతిచెందాడు. మృతి చెందాడు. గురువారం ఈ సంఘటన చోటుచేసుకుంది. బుక్కపట్నం గ్రామానికి చెందిన మస్తాన్ వలి (55) తాపీ మేస్త్రీగా పనిచేస్తున్నాడు. అయితే భవనం పై భాగంలో కాంక్రీట్ పిల్లర్ కు ఉన్న సెంట్రింగ్ డబ్బాలు విప్పే సమయంలో పక్కనే ప్రమాదవశాత్తు కిందికి పడ్డాడు. తీవ్ర గాయాలపాలైన మస్తాన్‌వలిని తోటి కార్మికులు హుటాహుటిన సత్యసాయి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందాడు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

కూలీ ఆత్మహత్యాయత్నం

ధర్మవరం టౌన్ : పట్టణంలోని ఓ ఇటుకలబట్టి యజమాని బెదిరింపులకు మనస్థాపం చెందిన అందులో పనిచేసే కూలీ ఫ్లెక్సీ కటౌట్ ఎక్కి ఆత్మహత్యాయత్నంకు పాల్పడిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. బాధితుడు ఈరన్న తెలిపిన వివరాలు... ముదిగుబ్బ మండలం కొట్టాలకు చెందిన ఈరన్న కొన్ని నెలల క్రితం ధర్మవరం వలస వచ్చి తిక్కస్వామినగర్‌లోగల ఇటుకల బట్టిలో కూలిగా పనిచేస్తున్నాడు. ఈ నేపథ్యంలో యజమాని క్రిష్ణమూర్తికి ఈరన్న రూ.26వేలు ఇవ్వాల్సిఉంది. అయితే యజమాని తనకు రూ.1లక్ష ఇవ్వాలని, ఆ డబ్బులు కట్టి గ్రామానికివెళ్లాలని బెదిరించాడు. దీంతో ఈరన్న కాలేజ్ సర్కిల్లో ఫ్లెక్సీకటౌట్ ఎక్కాడు. అక్కడ నుంచి దూకి ఆత్మహత్య చేసుకుంటానని దాదాపు గంట సేపు హల్ చల్ చేశారు. డీఎస్పీ శ్రీనివాసులు, వన్ టౌన్ సిఐ సుబ్రమణ్యం ఘటనాస్థలానికి వచ్చారు. న్యాయం చేస్తామని కిందకు దిగాలని ఈరన్నను కోరారు. ఇలా జరుతుండగానే ఈరన్న కటౌట్ నుంచి దూకాడు. కిందఉన్న బంకుపై పడటంతో ఈరన్నకు ఎటువంటి ప్రమాదం జరగలేదు. డీఎస్పీ ఈరన్నను స్టేషన్‌కు తీసుకెళ్లి నచ్చజెప్పాడు. న్యాయం చేస్తామని హామీ ఇచ్చి పంపారు.

రైలు కింద పడి వ్యక్తి మృతి

హిందూపురం : హిందూపురం రూరల్ మండలం హిందూపురం-మలగూరు రైల్వే స్టేషన్ మధ్యలో గురువారం రైలు కింద పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. మృతుడు మడకశిర మండలం మెళవాయి గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించినట్లు రైల్వే పోలీసులు తెలిపారు.

'నారాయణ' పాఠశాల సీజ్

కొత్తచెరువు : కొత్తచెరువులోని నెహ్రూ నగర్‌లో ఉన్న నారాయణ ప్రైమరీ పాఠశాలను అధికారులు సీజ్ చేశారు. అనుమతులు లేకుండా ప్రైమరీ స్కూలు నిర్వహిస్తున్నందున ఆ పాఠశాలను ఎంఇఒ -1 రెడ్డప్ప సీజ్ చేశారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇలా తరగతి గదులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఫీజులు కూడా అధికంగా వసూలు చేస్తున్నారని పలువురు తల్లిదండ్రులు తమ దృష్టికి తీసుకువచ్చారని ఆయన తెలిపారు.

నిందితుడికి జీవిత ఖైదు

పుట్టపర్తి రూరల్ : పసికందుపై అఘాయిత్య యత్నానికి పాల్పడిన కామాంధుడికి కోర్టు జీవిత కాల శిక్ష విధించిందని ఎస్పీ మాధవరెడ్డి తెలిపారు. ఈ కేసుకు సంబందించిన వివరాలను ఆయన వెల్లడించారు. ఓ మహిళ బెంగళూరు నుంచి తన ఇద్దరు చిన్నపిల్లలతో కలిసి పెనుగొండ పట్టణం లో నివాసం ఉంటున్న తన అన్న ఇంటికి ప్రసవానికి వచ్చింది. 2022 జూన్ నెల 22వ తేదీ ఇంటి వద్ద తన చిన్నారులను వదిలి తల్లి పనికి పోయింది. ఒంటరిగా వున్న చిన్నారిని అక్కడే ఉన్న చిన్న నరసింహులు దగ్గరికి తీసుకొని అఘాయిత్యా యత్నానికి పాల్పడ్డాడు. ఆ బాలిక నొప్పి భరించలేక గట్టిగా అరవడంతో అక్కడి నుండి పారిపోయాడు. అది గమనించిన స్థానిక మహిళ చిన్నారి బంధువులకు తెలియజేసింది. అనంతరం చిన్నారిని వైద్యం కోసం డాక్టర్ దగ్గరికి తీసుకెళ్లారు. చిన్న నరసింహులు పై పెనుగొండ పోలీసు స్టేషన్‌లో బాధిత చిన్నారి తల్లి ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.కోర్టు విచారణలో నిందితుడు నరసింహులు చేసిన నేరం నిర్ధారణ అయింది. దీంతో చిన్న నరసింహులుకు జీవితకాలం జైలు, వెయ్యిరూపాయల జరిమానా విధిస్తూ న్యాయమూర్తి రాజ్యలక్ష్మి గురువారం తీర్పు వెలువరించింది. బాధిత చిన్నారికి రూ. 3 లక్షల పరిహారానికి ప్రభుత్వానికి సిఫార్సు చేశారు. ఈ కేసు విషయంలో ప్రత్యేక చొరవ చూపిన హోంగార్డు రెహమాన్‌ను, కోర్టు కానిస్టేబుళ్లను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

గుండెపోటుతో టిడిపి నాయకుడు మృతి

కదిరి టౌన్ : కదిరి పట్టణానికి ఎస్సీ సెల్ నియోజకవర్గ కార్యనిర్వాహక కార్యదర్శి ప్రకాష్ గుండెపోటుతో మృతిచెందాడు. ప్రకాష్ మృతి పార్టీకి తీరని లోటు అని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి కందికుంట వెంకటప్రసాద్, ఎస్సీ సెల్ టిడిపి అధికార ప్రతినిధి రాజశేఖర్ బాబు అన్నారు.

ఎపిటిఎఫ్ మండల కార్యవర్గం ఏర్పాటు

మడకశిర : పట్టణంలోని ఉపాధ్యాయ భవన్‌లో ఎన్నికల పర్యవేక్షకులు జి.రామకృష్ణ, లతా రామకృష్ణ ఆధ్వర్యంలో కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. గౌరవాధ్యక్షులుగా కె.నాగరాజు, అధ్యక్షులుగా వి.వేంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా హెచ్‌హెచ్.జయరామరెడ్డి, జిల్లా కౌన్సిలర్లుగా పుష్పలత, రాఘవేంద్రరావు, తిమ్మారెడ్డి, ఉపాధ్యక్షులుగా వసుంధరమ్మ, కిషోర్‌కుమార్, మురళీధర్, శ్యాంసుందర్, ముద్దునాగప్ప, కార్యదర్శులుగా సరిత, జయరాం, బాలరాజు, సిద్దార్థ, రవికుమార్, ఆడిట్ కమిటీ సభ్యులుగా సోమశేఖర్, రామాంజనేయులు, సురేష్ ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ పాత పెన్షన్ స్కీం, ఉద్యోగోన్నతులు, 1వ తేదీనే జీతాలు, పెండింగ్ బకాయిలు వెంటనే ఇవ్వాలని, కస్తూర్బా పాఠశాల, ఎంఆర్‌సి సిబ్బందికి ఎంటిఎస్ఎస్ అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే మండలంలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.

టిడిపి కార్యకర్తలకు పరామర్శ

మడకశిర : మండల పరిధిలోని ఎల్లోటి గ్రామానికి చెందిన రవీంద్రరెడ్డి కొన్ని రోజులు క్రితం ప్రమాదంలో గాయపడగా ఆపరేషన్ చేయించుకొని హిందూపురంలోని బాలాజీ హాస్పిటల్ ఉన్నారు. అదే గ్రామానికి చెందిన కొండప్ప పాము కాటుకు గురై హిందూపురం ప్రభుత్వా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కె.ఈరన్న ఆసుపత్రులకు వెళ్లి వారిని పరామర్శించారు. ఈరన్న వెంట నాయకులు ఆదినారాయణ, అశ్వత్తమప్ప, ప్రకాష్, ఎల్లోటి నరసింహమూర్తి, పత్తికుంట నరేష్, శ్రీనివాసులు, ఎల్లోటి శంకర్, బాలు, తదితరులు ఉన్నారు.

జానపద నృత్య కళలపై మక్కువ పెంచుకోవాలి

బుక్కపట్నం: నేటి తరం విద్యార్థులు చదువుతో పాటు జానపద నృత్య కళలపై మక్కువ పెంచుకోవాలని జిల్లా విద్య శిక్షణ సంస్థ ప్రిన్సిపల్ రామకృష్ణ తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా విద్యా శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా స్థాయి జానపద, నాటకీకరణ పోటీలు నిర్వహించారు. నాటికీకరణ విభాగంలో మొదటి బహుమతి బుక్కపట్నం కేజీబీవీ పాఠశాల విద్యార్థినులు సాధించారు. రెండవ బహుమతిగా కేజీబీవీ గోరంట్ల, మూడవ బహుమతిగా పుట్టపర్తి కేజీబీవీ పాఠశాల విద్యార్థులు గెలుపొందారు. జానపద నృత్య విభాగంలో ప్రథమ బహుమతి కేజీబీవీ విద్యార్థినులు, ద్వితీయ బహుమతి జిల్లా పరిషత్ హై స్కూల్ సిద్ధిరాంపురం బాలురు, తృతీయ బహుమతి వజ్రకరూరు మండలం కమలపాడు ఎంపియుపిఎస్ స్కూల్ విద్యార్థులు గెలుపొందారు. వీరికి నగదుతో పాటు ప్రోత్సాహక బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల అధ్యాపకులు, డైట్ కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కులగణనతోనే అన్ని వర్గాలకూ న్యాయం : కాంగ్రెస్

హిందూపురం : కులగణనతోనే దేశంలో ఉండే అన్ని వర్గాలకు సమ న్యాయం జరుగుతుందని, అందుకోసమే కులగణనను కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే చేపడుతుందని ఎఐసిసి అధ్యక్షులు రాహుల్ గాంధీ చెప్పారని కాంగ్రెస్ నాయకులు అన్నారు. గురువారం పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా నాయకులు అమానూల్లా, జమీల్, తిరుపాల్‌లు మాట్లాడుతు దేశంలో కులగణన చేపట్టక పోవడంతో బిసి, ఎస్‌సి, ఎస్‌టి, మైనార్టీ, ఆదివాసులు ఇలా అన్ని వర్గాల వారు తీవ్రంగా నష్ట పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. త్వరలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పల్లెబాట కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు రామాంజినేయులు, రఫూఫ్ సాబ్, మహబూబ్ బాషా, సంజీవప్ప, ఆసీఫ్, గౌస్, బాబు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి వైఎస్ఆర్ బీమా అందజేత

గుడిబండ : మండల పరిధిలోని వీరజ్జనపల్లి గ్రామానికి చెందిన కాంతరాజు ఇటీవల అనారో గ్యంతో మృతి చెందాడు. ఆయన కుటుంబానికి గురువారం వైఎస్ఆర్ బీమా ద్వారా తక్షణ సాయంగా రూ. 10 వేలను సర్పంచి తిప్పేస్వామి ద్వారా అందజేశారు. కార్యక్రమంలో వైఎస్ సర్పంచి రమేష్, పంచాయతీ కార్యదర్శి రమేష్, ఎంపిటిసి రాజు, వాలంటీర్లు పాల్గొన్నారు.